## అమెరికాలోని తెలుగువారి సేవలో "ఎన్ఏటిఎస్"

అమెరికాలో నివసిస్తున్న తెలుగువారికి సేవలందించే లక్ష్యంతోనే నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (ఎన్ఏటీఎస్-నాట్స్)ను స్థాపించినట్లు.. ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాదెళ్ళ రాణా కుమార్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాణా కుమార్ మాట్లాడుతూ... ఎన్ఏటీఎస్ సంస్థ తొలి సమావేశాలు జూలై 2వ తేదీనుంచి మూడు రోజులపాటు ఫ్లోరిడాలోని "ఆర్లాండో ఆరంజ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్"లో నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొన్నారు.

ముఖ్యంగా.. అమెరికాలోని తెలుగువారికి విద్య, వైద్యం, న్యాయపరమైన, ఆర్థికపరమైన సహాయ సహకారాలను తమ ఎన్ఏటీఎస్ సంస్థ అందజేస్తుందని రాణాకుమార్ వివరించారు. నార్త్ అమెరికాలోని దాదాపు ఏడు లక్షలమంది తెలుగు ప్రజలకు తమ సహాయ సహకారాలను అందజేస్తున్నామనీ, నిరుద్యోగులకు వర్క్‌షాపులను కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.